క్లుప్తంగా

ఏరువాక బృందం పంట పొలాల పరిశీలన

పి.గన్నవరం: ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తల బృందం పి.గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలను శనివారం పరిశీలించింది. నరేంద్రపురం, పి.గన్నవరం గ్రామాల్లో పర్యటించిన శాస్త్రవేత్తలు డాక్టర్ పీబీ ప్రదీప్‌కుమార్, ఏఓ ఎ.కల్యాణ్‌సూర్యకుమార్ క్షేత్ర స్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. రబీ సీజన్‌లో పి.గన్నవరం మండలంలో 6,100 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు వేయడం జరిగిందన్నారు. ఎంటీయూ–1121, ఎంటీయూ–3626 రకాలను నాట్లు వేశారని చెప్పారు. ఎంటీయూ–3626 పంట ముదురు ఆకుపచ్చ రంగులోకి మారిందన్నారు. దీని నివారణకు ఎకరానికి 20 కిలోలు పొటాష్, 5 కిలోలు యూరియాతో కలిపి వేసుకోవాలని సిఫార్సు చేశారు.

వైఎస్సార్ సీపీ విజయం తథ్యం


గ్రంధం రవికుమార్

రాజోలు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ ఉపాధ్యక్షుడు గ్రంధం రవి కుమార్ అన్నారు. శనివారం ఆయన తాటిపాకలో మాట్లాడుతూ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా తనను నియమించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ ఆయన సీఎంగా విజయపథంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో వేంచేసిన అలిమేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామికి తెల్లవారుజామున తోమాల సేవ, అర్చన, నైవేద్యం, నక్షత్ర హారతి, కుంభ హారతి ఇచ్చారు. వేదపండితుల స్వామికి తులసి పూజలు జరిపారు. స్వామిని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భారీ అన్నదానం ఏర్పాటు చేశారు.

కొర్లపాటివారిపాలెంలో..

అంబాజీపేట: స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేంచేసిన వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేంకటేశ్వర స్వామిని ఐదు వారాలు దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తొలుత స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం


పొన్నమండలో రామ్‌యోచన్‌కు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న సంస్థ నిర్వాహకులు

అంబాజీపేట: పొన్నమండ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బళ్ల రామ్‌యోచన్‌కు అంబాజీపేట ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. రామ్‌యోచన్‌కు రెండు కిడ్నీలు పాడవటంతో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. రామ్‌యోచన్ వైద్య ఖర్చులకు రూ.12,300 ఆర్థిక సాయాన్ని అందించామని ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు.

ఎస్‌బీఐ సేవలపై కళాజాత

అయినవిల్లి: ఎస్‌బీఐ ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న సేవలపై చింతనలంకలో విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కళాజాత ద్వారా చైతన్యం కల్పించారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా, అటల్ పింఛన్ యోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.

బాలాజీ సన్నిధిలో జస్టిస్ మల్లికార్జునరావు


బాలబాలాజీని దర్శించుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ మల్లికార్జునరావు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ, భూ సమేత బాలబాలాజీ స్వామి దర్శన అనంతరం అర్చకులు శేషవస్త్రంతో వేదాశీర్వచనం అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ ఈఓ గ్రంధి మాధవి, ట్రస్టు బోర్డు సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు, ఉప ప్రధానార్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు, నగరం ఎస్సై పి.సురేష్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్నది అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం

- రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి
- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం
- రూ.2 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు


దేవరపల్లి-కొత్తపాలెం రహదారి పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం అని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం మండలంలోని దేవరపల్లిలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. గ్రామంలోని తిమ్మప్పదొడ్డిలో రూ.1.20 కోట్లతో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రారంభించారు. అలాగే రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రూ.35 లక్షలతో దేవరపల్లి నుంచి కొత్తపాలెం వెళ్లే రహదారిని బీటీ రోడ్డుగా నిర్మించేందుకు అలాగే రూ.25 లక్షలతో దేవరపల్లి నుంచి మట్టలదొడ్డి వరకు ఉన్న రోడ్డు మార్గాన్ని బీటీ రోడ్డుగా నిర్మాణం చేసే పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న పాలనలో గ్రామాల్లో అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఎంతో ఆనందంగా జీవిస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు జగనన్న అందించే సంక్షేమ పథకాలతో వారి ఆర్థిక స్థితి మెరుగుపడిందన్నారు. రాష్ట్రంలో పేదరిక శాతం తగ్గిందన్నారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి పథం వైపు సాగుతుందన్నారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ నిర్మాణాలే అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ గన్నవరపు వెంకట్రావు, సర్పంచ్ దొమ్మేటి అర్జునరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు

సఖినేటిపల్లి: అంతర్వేది తీర్థ మహోత్సవాల్లో మండలంలో వివిధ గ్రామాల ప్రజలు పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలపై రాజోలు సీఐ ఆర్.గోవిందరాజు శనివారం సూచనలు చేశారు. ఈ నెల 19, 20 తేదీల్లో అంతర్వేది గుడికి వెళ్లాలనుకునే సఖినేటిపల్లి, సఖినేటిపల్లిపాలెం, గుడిమూల, గొంది గ్రామాల ప్రజలు అంతర్వేదిపాలెం టీ జంక్షన్ వద్ద నుంచి కేశవదాసుపాలెం, అంతర్వేదికర మీదుగా వెళ్లాలన్నారు. గుడిమూల రోడ్డు, గొంది ఏటిగట్టుపై ట్రాఫిక్ ఆంక్షలు ఉన్న కారణంగా ఎదురు వెళ్లవద్దని ఆ గ్రామ ప్రజలకు సీఐ హితవు పలికారు. అలాగే కేశవదాసుపాలెం, అంతర్వేదికర ప్రజలు అంతర్వేదికర సైకిల్‌షాపు సెంటర్ మీదుగా వన్ వేలో సఖినేటిపల్లి మెయిన్ రోడ్డుకు వెళ్లాలని కూడా ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలన్నారు. ఎస్సై ఎస్.రాము పాల్గొన్నారు.

నేడు పినపళ్లలో గడప గడపకూ..

ఆలమూరు: మండలంలోని పినపళ్లలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు తెలిపారు. ఈసందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన సూచించారు.

సమస్యలు పరిష్కరిస్తూ.. అభివృద్ధిని వివరిస్తూ..

- దేవరపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం
- పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి


దేవరపల్లిలో మహిళకు పథకాల లబ్ధి పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను వాటిని పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడంతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శనివారం మండలంలోని దేవరపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో బాలయోగిపేట వద్ద నుంచి మొదలుపెట్టి ప్రతి గడపకూ వెళ్తూ, సమస్యలు వింటూ వెనువెంటనే పరిష్కారం చూపుతూ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ముందుకు సాగారు. తమ ఇళ్ల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి ప్రజలు హారతులు పట్టి బ్రహ్మరథం పలికారు. వారికి జరిగిన మేలును వివరించేలా తెలిపే సంక్షేమ లబ్ధిని చూపే పత్రాలను అందజేశారు. పర్యటనలో భాగంగా దేవరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన సైకిల్ షెడ్డును ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. అలాగే విద్యార్థుల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను అందించి వారికి పండ్లు అందజేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కొత్త పింఛన్లు 359 ఇవ్వడంతో మొత్తం పింఛన్లు 1,257 అయ్యాయన్నారు. అలాగే 495 మందికి ఇళ్ల పట్టాలు, 2,737 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ గన్నవరపు వెంకట్రావు, సర్పంచ్ దొమ్మేటి అర్జునరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి టీకాలు తప్పనిసరి


పెనికేరులో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

ఆలమూరు: మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీల ఉప కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది శనివారం చిన్నారులకు టీకాలు అందజేశారు. వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి ఆధ్వర్యంలో ఆలమూరు–1, ఆలమూరు–2, పెనికేరు, పినపళ్ల, సూర్యారావుపేట, జొన్నాడ శివారు మూలాటి రేవు, చొప్పెల్ల శివారు శ్రీరామ్‌నగర్ కాలనీ, మడికి శివారు మల్లవానితోట, మూలస్థాన అగ్రహారం, గుమ్మిలేరు గ్రామాల్లో అనేక మంది చిన్నారులకు ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది టీకాలు వేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యానికి టీకాలు తప్పనిసరని వైద్యాధికారులు వ్యాఖ్యానించారు. ఈ టీకాల ప్రక్రియను సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతికుమార్, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్.బాలామణి పర్యవేక్షించారు. చిన్నారులకు ధనుర్వాతం, కామెర్లు, క్షయ, పోలియో, డిఫ్తీరియా, కోరింత దగ్గు నివారణకు పెంటావాలెంట్, ఎంఆర్, టీటీ, డీపీటీ, హెపటైటిస్–బీ వ్యాక్సిన్లను అందజేశారు.

ప్రతి ఎకరాకూ సాగునీటి సరఫరా


పలివెల లాకుల వద్ద అధికారులతో సమీక్షిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

కొత్తపేట: ప్రస్తుత రబీ సీజన్‌లో ప్రతి చానల్ శివారు ఎకరాకూ సమృద్ధిగా సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో ముఖ్యంగా వాడపాలెం లాకుపైన చానల్స్ ద్వారా సాగునీటి ఇబ్బంది తలెత్తే పరిస్థితిని స్థానిక రైతు సంఘం నాయకులు, రైతులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జగ్గిరెడ్డి వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ ఎస్ఈతో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సాగునీరు పరిస్థితిని పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ మేరకు శనివారం ఎస్ఈ శ్రీనివాసరావు నియోజకవర్గంలో బొబ్బర్లంక నుంచి ప్రధాన పంట కాలువలపై లాకుల వద్ద నీటి మట్టంతో పాటు కొత్తపేట మండలం పలివెల, వాడపాలెం లాకుల వద్ద సాగునీరు పరిస్థితి, నీటి మట్టం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రైతుల తరఫున ఎంపీపీ మార్గన గంగాధరరావు, రైతు సంఘం అధ్యక్షుడు పెదపూడి బాపిరాజు, పలివెల, వాడపాలెం ఓల్డ్, న్యూ చానల్స్ ద్వారా సాగునీటి కొరతను వివరించారు. 24 గంటల వంతును 48 గంటలకు పెంచి, 7.5 అడుగుల నీటి మట్టం అమలు చేయాలని కోరారు. ఎక్కడా వరి పంటకు సాగునీరు ఇబ్బంది తలెత్తకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కింది స్థాయి అధికారులు, సిబ్బందికి ఎస్ఈ సూచించారు.

నేడు వంతుల వారీగా సాగునీరు

అంబాజీపేట: ముక్కామల లాకులపై ఉన్న పంట భూములకు ఆదివారం నుంచి సోమవారం వరకు 24 గంటల పాటు వంతుల వారీగా సాగునీరు పంపిణీ చేయనున్నట్లు ఇరిగేషన్ శాఖ ఏఈ వి.నవీన్ కుమార్ తెలిపారు. మొసలపల్లి, మోడేకుర్రు, నేదునూరు, ముక్కామల, పుల్లేటికుర్రు, ఇరుసుమండ తదితర గ్రామాల రైతులు పంట బోదెలను బాగు చేసుకుని సాగునీరు భూములకు అందేలా చూసుకోవాలని ఏఈ కోరారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు


పడమటిపాలెంలో అంగన్‌వాడీ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాపాక

మలికిపురం: రాష్ట్రంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక విద్యావ్యవస్థలో సమూల మార్పులను తెచ్చారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం పడమటిపాలెం అరుంధతీపేటలో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే నూతనంగా గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, సదరు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ బళ్ళ ప్రసన్నకుమారి, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఏర్పాటు

మలికిపురం: స్థానిక యూనియన్ బ్యాంకులో శనివారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని బ్యాంకు ఆర్డీవో నీలేష్ ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంకు డిపాజిటర్ ఎడ్యుకేషన్, ఎవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌పరేషన్ సంస్థ ద్వారా పై కేంద్రాన్ని నెలకొల్పినట్టు ఆయన చెప్పారు. బ్యాంకు అందించే పొదుపు రుణ పథకాలు, బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు సిబ్బంది రాజబాబు, ఇమ్మానియేలు, అరుణ పాల్గొన్నారు.

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: బ్యాంకులు అందించే పొదుపు, రుణ, బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు వెంకటనరసింహ పేర్కొన్నారు. పి.గన్నవరంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంకు డిపాజిట్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను పలు మండలాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైంలు ఎక్కువగా జరుగుతున్నందున వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ లావాదేవీలను చేసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ మణికంఠ, ప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

మామిడికుదురు: పాశర్లపూడిబాడవలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, వేద పారాయణ, అగ్ని ప్రతిష్ఠాపన, సర్వదేవతాహోమాలు తదితర పూజలను ఘనంగా జరిపించారు. పెదపట్నంలంకలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత బాల వీరభద్రేశ్వరస్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శిరిగినీడి గోపీనాథ్, హేమజ్యోతి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ ప్రదక్షిణతో పాటు పలు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆసరా సభను విజయవంతం చేయాలి


ఆసరా కార్యక్రమంపై సమీక్షిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు

ఆలమూరు: మహిళాభ్యున్నతి కోసం సీఎం జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా తుది విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు కోరారు. ఆలమూరు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ ఎ.మేరీ రోజ్ అధ్యక్షతన శనివారం వైఎస్సార్ ఆసరాపై సమీక్ష జరిగింది. ఎంపీపీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో రెండు విడతలుగా 13 గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా పంపిణీ పూర్తి కాగా తుది విడత కార్యక్రమాన్ని జొన్నాడలో ఈనెల 19న ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక 216ఏ జాతీయ రహదారి పక్కన ఆంజనేయస్వామి ఆలయం సమీపాన నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఆలమూరు, పెనికేరు, జొన్నాడ, మూలస్థాన అగ్రహారం, గుమ్మిలేరు గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళందరూ పాల్గొనేలా అధికారులు, యానిమేటర్లు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఏపీఎం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి


న్యాయవాదులతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు ప్రమీలారాణి, హిమబిందు

రాజోలు: జాతీయ లోక్‌అదాలత్ విజయవంతం చేయాలని రాజోలు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రమీలారాణి అన్నారు. శనివారం రాజోలు కోర్టు కాంప్లెక్స్‌లో రాజోలు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి, జూనియర్ సివిల్ జడ్జి కె.హిమబిందులు మాట్లాడుతూ రాజీ చేయదగిన కేసులను అదాలత్ వేదికగా పరిష్కరించుకోవాలన్నారు. అదాలత్‌ల ద్వారా కక్షిదారుల ఇరువురికి న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి సాయిబాబు, న్యాయవాదులు చింతా ప్రసాద్, బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 100 మంది చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన పలు పార్టీలకు చెందిన కార్యకర్తలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. సీఎం జగన్ సంక్షేమ పాలన, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధికి మెచ్చి అనేక మంది పార్టీలో చేరుతున్నారు. దీంతో ప్రతిపక్షాలు కూటములుగా ఏర్పడినా వైఎస్సార్ సీపీకి మాత్రం మండలంలో రోజురోజుకూ మరింత విశేష ఆదరణ పెరుగుతుంది. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుపూడి లోవ సత్యనారాయణ ఆధ్వర్యంలో కలవచర్లకు చెందిన సుమారు 100 మంది ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు శనివారం రావులపాలెంలోని గోపాలపురంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, పేద ప్రజల అభ్యున్నతికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. పెందుర్తి నాగభూషణం, గుంటూరి గోవిందు, కురుపూడి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగ జేఏసీ ధర్నా

కొత్తపేట: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు గత ఐదేళ్లుగా చెల్లించవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ జేఏసీ కొత్తపేట తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ జేఏసీ దశలవారీ నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడోరోజు శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పలు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజోలులో..

రాజోలు: ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం రాజోలు యూనిట్ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాజోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. జేఏసీ అధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఎస్ఎల్, జీపీఎఫ్ రుణాలు, ఏపీ జీఎల్ఐ, డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, నాలుగో తరగతి ఉద్యోగల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో ఆర్డీవో పర్యటన


భక్తుల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో

సఖినేటిపల్లి: అంతర్వేదిలో శనివారం అమలాపురం ఆర్డీవో కేశవవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఆలయం వెలుపల, లోపల భక్తుల క్యూ ఏర్పాట్లు, కల్యాణ వేదిక వద్ద వీఐపీ, సాధారణ భక్తుల గ్యాలరీల ఏర్పాట్లు, భక్తులు కల్యాణం వీక్షించేందుకు తీసుకుంటున్న చర్యలను ఆర్డీవో, ఏసీ వి.సత్యనారాయణతో సమీక్షించారు. అలాగే రథోత్సవం, పౌర్ణమి స్నానాల ఏర్పాట్లు గురించి ఆయా శాఖల అధికారులతో కూడా ఆర్డీవో సమీక్షించారు. అనంతరం టూరిజం గెస్ట్‌హౌస్‌లో ఆయా శాఖలతో ఒక సమావేశం ఆర్డీవో నిర్వహించారు. శాఖల వారీగా ముగింపు దశకు చేరుకున్న పనులు పైన, పెండింగ్‌లో ఉన్న పనులపై ఆయన సమీక్షించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతం దిశగా కమిటీలు





అడబాల వీరబ్రహ్మాజీరావు, బొలిశెట్టి భగవాన్, కట్టా శ్రీనివాస్, కుసుమ చంద్రశేఖర్

మామిడికుదురు: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధిష్టానం కార్యాచరణ చేపట్టింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కమిటీ శనివారం ఆదేశాలు జారీ చేసింది. మలికిపురం మండల కమిటీ అధ్యక్షుడిగా అడబాల వీరబ్రహ్మాజీరావును నియమించారు. ఉపాధ్యక్షులుగా నల్లి సత్యనారాయణ, చెల్లుబోయిన నాగవెంకటసత్యనారాయణ, జనరల్ సెక్రటరీలుగా కె.రామకృష్ణంరాజు, కొల్లు వీరవెంకటసత్యనారాయణ, కానూరి రంజిత్‌కుమార్, సెక్రటరీలుగా లంక సురేష్, ఆదుర్తి సాయిబాబు, గోలి రామకృష్ణ, ఎండీ అబ్దుల్ అమీద్, దేవ కుమారరత్నం, ట్రెజరర్‌గా అడబాల సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వలవల నర్సింహారావు, కక్కులపాటి నరసింహాచార్యులు, గోగన్నమఠం శ్రీనివాసరావు, ముత్యాల ఆదినారాయణ, బళ్ల కిరణ్, ఆచంట నాగసుబ్బారావు, కుసుమ జ్యోతిబాబు, యాతం సతీష్‌బాబు, రాపాక సత్యనారాయణ, గుండుమేను ప్రసన్నకుమార్, చెవ్వాకుల సురేష్‌బాబు, తాడి రంపాలరాజు, వాడపల్లి చిన్నయ్య, పేరాబత్తుల నాగేశ్వరరావు, బోణం సురేష్‌ను నియమించారు.

మామిడికుదురు మండల శాఖ అధ్యక్షుడిగా భగవాన్..

మామిడికుదురు మండల శాఖ అధ్యక్షునిగా బొలిశెట్టి భగవాన్‌ను నియమించారు. వైస్ ప్రెసిడెంట్లుగా ఉచ్చుల విష్ణు, సిర్రా శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలుగా గుబ్బల సత్యనారాయణ, వడ్డి ఆదిబాబు, తాడి శ్రీనివాస్, సెక్రటరీలుగా మొల్లేటి వెంకటేశ్వరరావు, మొల్లేటి సత్యనారాయణ, భూపతిరాజు సతీష్, వర్ధనపు రమణ, గుబ్బల నాగరాజు, ట్రెజరర్ నైనాల రామకృష్ణను నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా యాలంగి పెద్దిరాజు, కంచి మురళీకృష్ణ, బందారు తాతారావు, కట్టా లక్ష్మణరావు, కండెళ్ల వెంకట్రావు, యెరుబండి సూర్యనారాయణ, సరెళ్ల ఏసేబు, ఇంజేటి రాజు, కడలి వెంకటేష్, కొక్కిరిగడ్డ సుబ్బారాయుడు, చేట్ల నాగేశ్వరరావు, షేక్ గౌస్, మహ్మద్ రఫీ, జిల్లెళ్ల శ్రీనివాస్, పెదపూడి మణికంఠను నియమించారు.

రాజోలు మండల శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్

రాజోలు మండల శాఖ అధ్యక్షునిగా కట్టా శ్రీనివాస్, వైఎస్ ప్రెసిడెంట్లుగా గెద్దం సురేష్, చెల్లింగి లక్ష్మీఈశ్వరి, జనరల్ సెక్రటరీలుగా హనుమంత్, కట్టా సత్యనారాయణ, పెచ్చెట్టి జురేంద్రప్రసాద్, సెక్రటరీలుగా కోన రామారావు, దీపాటి జగదీష్, అప్పారి శ్రీనివాస్, గుబ్బల త్రిమూర్తులు, నక్కా నానాజీ, ట్రెజరర్‌గా చెల్లింగి రాజబాబును నియమించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కాండ్రేగుల బాబ్జి, భీమనాధం మురళి, పున్నం రామాంజనేయులు, పిల్లి వీరవెంకటసత్యనారాయణ, తాడి శ్రీను, సూదా నరేష్, చింతా వెంకటేష్, బుంగా రాజేష్, విప్పర్తి నరేష్‌ను నియమించారు.

సఖినేటిపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా చంద్రశేఖర్

సఖినేటిపల్లి మండల శాఖ అధ్యక్షునిగా కుసుమ చంద్రశేఖర్‌ను నియమించారు. వైఎస్ ప్రెసిడెంట్లుగా రావి వెంకటేశ్వరరావు, పెదపాటి నాగలక్ష్మి, జనరల్ సెక్రటరీలుగా కారాడి ఆంజనేయులు, బెల్లంకొండ ఏసు, నల్లి సుభాష్, సెక్రటరీలుగా చెల్లుబోయిన గోపాలం, ఇంజేటి గంగాచలం, యెనుముల త్రినాథ్, ఓగూరి ఇలీషా, పల్లపోతు వెంకటకాంతారావు, ట్రెజరర్‌గా చింతా బులిరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కడలి రఘు, కందికట్ల చిట్టిబాబు, సంగాని నాగరాజు, గంటా రవి, చొప్పళ్ల మున్నా, మన్నే శ్రీను, కలిగిత విజయరత్నం, జిల్లెళ్ల క్రిస్టోఫర్, బర్రె శ్రీనివాస్, పాలపర్తి జోష్‌నాని, లంకే సుబ్బారావు, జిల్లెళ్ల చిట్టిబాబు, గెద్దం సూర్యారావు, పెమ్మాడి నాగేశ్వరరావు, ఆకుల శ్రీనులను నియమించారు.